


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్

మంగళవారం 25 నవంబర్ 2025 పేజీలు 09




## పేదల పాలిట వరం ఇందిరమ్మ గృహం

- ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మంత్రి జూపల్లి



**ఆదిలాబాద్ అర్బన్, సూర్య మేజర్ న్యూస్**

అనుకుంట గ్రామంలో లబ్ధిదారులు బాస గంగమ్మ, ఆమె భర్త రమేష్‌కు కేటాయించిన ఇందిరమ్మ ఇల్లును సోమవారం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు.కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి గ్రామస్తులు సంప్రదాయ పద్దతిలో దప్పులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు గృహం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని తెలిపారు.

మిగితా.. 2లో

ప్రజావాణి దరఖాస్తులను

## సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు.

( మిగితా...2లో )

వడ్డీ లేని రుణాల పంపిణీ ద్వారా

## మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క




3లో

నిర్మాణ పనులు

## త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్ :**


జిల్లా కేంద్రంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను సందర్శించి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వం వైద్యరంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేవిధంగాఅధికారులు,గుత్తేదారుల సమన్వయంతోకృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి,నవంబర్24,సూర్య మేజర్ న్యూస్ :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన



ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం కార్మిక శాఖకు సంబంధించిన, కార్మికుల ప్రమాద బీమా పెంపు సమాచార గోడ ప్రతులను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా



కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్‌రావు, జిల్లా యువజన, క్రీడాధికారి అశ్వక్ అహ్మద్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవిలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి షూటింగ్ బాల్ క్రీడా పోటీలలో ఆసిఫాబాద్ జిల్లా జట్టు బంగారు పతకం సాధించిన సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్రీడాకారులకు కొరత లేదని,జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలలో రాణిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో రాణించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శిక్షకుడు రాకేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి

## త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల బ్యూరో,నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు



సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణం పాత మంచిర్యాల ప్రాంతానికి చెందిన అల్లి లచ్చయ్య తనకు వేంపల్లి శివారులో గల పట్టా భూమిలో ఇబ్బందికరంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను మరొక చోటికి మార్చాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

( మిగితా...2లో )

# పేదల పాలిట వరం ఇందిరమ్మ గృహం

## - ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మంత్రి జూపల్లి

**మొదటి పేజీ తరువాయి...**



అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇండ్లు నిర్మించి అందిస్తామని భరోసా ఇచ్చారు. ఇందిరా గాంధీ కాలం నుంచే పేదల గృహ హక్కుల కోసం ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. ఈ ప్రయాణాన్ని మరింత వేగవంతం చేస్తామని మంత్రి అన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఇంకా ఇండ్లు నిర్మించని అర్హులకు బ్యాంకులు, శ్రీనిధి, మహిళా సంఘాల (ఎస్‌హెచ్‌జి) ద్వారా సులభ రుణాలు అందించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. ఆదిలాబాద్‌లో ఏర్‌పోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని ప్రకటించారు. గ్రామంలో రోడ్లు, వైకుంఠధామం, ఇతర ప్రజా అవసరాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. ఇటీవలి వరదలతో నష్టపోయిన కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి త్వరితగతిన సహాయం అందేలా చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ జి. నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, డీసీసీబీ చైర్మన్ బోజరెడ్డి, అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, శ్యామల దేవి, ఐటిడిఏ పీవో యువరాజ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూరగాయలు పిరం

### -ఆకాశాన్ని అంటుతున్న ధరలు..
### -ఏది కొనలన్నా కిలోకి వందకి పైగానే
### - సామాన్య మధ్యతరగతి ప్రజలపై భారం

**ఆసిఫాబాద్,నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ :**



కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి ఏది కొందామన్న పీరం పలుకుతున్నాయి. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. యేటా కార్తీకమాసంలో కూరగాయ ధరలు కాస్తా ఎక్కువగానే ఉంటాయి. అయితే దీనికి తోడు ఈ వాన కాలంలో భారీ వర్షాలు కురవడం తో చాలాచోట్ల కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. దీంతో చేతికొచ్చే దశలోనే కూరగాయలు, ఆకుకూరల దిగుబడిపై మొంత తుఫాను తీవ్ర ప్రభావం చూపింది. అలాగే జిల్లాలో సాగు కూడా అంతంతే ఉండడంతో రేట్లు ఆకాశాన్ని అంటాయి. దీంతో ప్రస్తుతం ఏ కూరగాయ చూసిన కిలో 80 నుండి 120 రూపాయల వరకు పలుకుతుంది. ధరలు పెరగడంతో ఒక్కొక్క మధ్య తరగతి కుటుంబంపై నెలకి అదనపు భారం పడుతుంది. కిలోకు పైన కొనేవారు పావు కిలో, అరకిలతో సరిపెట్టుకుంటున్నారు. 500 రూపాయలు లేనిదే మార్కెట్ వెళ్లలేని పరిస్థితి నెలకొంది జిల్లాలో రెండు వారాల క్రితం ఉన్న ధరలు ప్రస్తుతం లేవు. 500 రూపాయలు తీసుకువెళ్లిన సంచి కూడా నిండటం లేదని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పెరిగిన రేట్లను నియంత్రించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి
### - ఎంపీడీవో ఆల్బర్ట్

**పెంచికల్పేట్ ,నవంబర్24,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని పెంచికల్పేట్ ఎంపీడీవో ఆల్బర్ట్ అన్నారు. ఎల్కపల్లి గ్రామపంచాయతీలో నిర్మిస్తున్న ఇండ్ల పనులను పంచాయతీ కార్యదర్శులతో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. దశలవారీగా బిల్లులను చెల్లిస్తామని ఇండ్ల నిర్మాణంలో జాప్యం చేయవద్దని, ఎన్నికల కోడ్ ప్రభావం వల్ల బిల్లులు అగిపోయే సూచనలు ఉన్నందున త్వరగా ఇండ్ల నిర్మాణం పనులు పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ ఏఈ సందీప్,ఏపిఓ సతీష్ మరియు కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



### ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి
# త్వరగా పరిష్కరించాలి
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రౌతు అనిల్ తమ గ్రామంలో దాదాపు 800 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో వరి ధాన్యం సాగు



చేస్తున్నామని, తాము ధాన్యం విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ కాలనీవాసులు తమ ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా చేస్తున్న భవన నిర్మాణం పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులో 2021- 25 విద్యా సంవత్సరాలలో జరిగిన బి ఏ ఎస్ లో సీట్లు పొందిన విద్యార్థుల జాబితా పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రతినిధి నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తన దరఖాస్తులో స్థానిక సంస్థల ఎన్నికలలో జిల్లాలో రిజర్వేషన్ ప్రకారం బి.సి. లకు స్థానాలను కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త బాయి కుటుంబ సభ్యులను పరామర్శించిన
### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి

**సిరికొండ, నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలం లచ్చింపూర్ గ్రామానికి చెందిన సీడం కొత్త బాయి ఆదివారం మృతి చెందిన విషయం తెలిసిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి సోమవారం ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చిన ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ పెందూర్ భగవాన్, పెందూర్ లక్ష్మణ్‌రావు, పెందూర్ వెంకటేష్, పెందూర్ రాంపాల్కు ఉన్నారు.



### ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి..**

సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్‌లతో కలిసి



దరఖాస్తుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. జైనూర్ మండలం నందు నాయక్ తండాకు చెందిన జాదవ్ సుజాత తన భర్త మరణించినందున ఆయన పేరిట ఉన్న భూమిని తన పేరిట విరాసత్ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జిల్లా కేంద్రానికి చెందిన పెంద్రం సత్యవతి తనకు రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దహెగాం మండలం లగ్గాం గ్రామానికి చెందిన కొండ్ర భాస్కర్ గౌడ్ తాను గీత కార్మికుడిని అయినందున లైసెన్స్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తిర్యాణి మండలం చెలిమెల కోలాంగూడ గ్రామానికి చెందిన టేకం గంగారం తన పట్టా భూమిని ఇతరులు కబ్జా చేసినందున తగు విచారణ చేసి నాకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండల కేంద్రంలోని ఎస్.సి. కాలనీకి చెందిన దుదనే శ్రీమంత తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ పట్టణం రిక్షా కాలనీకి చెందిన ఫర్వీన్ సుల్తానా తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ టి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ అమీనొద్దీన్ తాను బోరింగ్ మెకానిక్ పని చేస్తున్నానని, తనకు రావలసిన 4 నెలల వేతనాన్ని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం జక్కలపల్లి గ్రామస్తులు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, గత ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల సంబంధిత వివరాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ వెంటనే
## రద్దు చేయాలి టీ ఎం ఎస్ ఆర్ యు

**నస్పూర్, నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ యూనియన్ ( టి ఎం ఎస్ ఆర్ యు ) మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యుడు లెక్కల సాగర్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మెడికల్ &సేల్స్ రిప్రెజెంటేటివ్స్ ధర్నా కార్యక్రమం నిర్వహించినారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీ ఎం ఎస్ ఆర్ యు రాష్ట్ర కమిటీ సభ్యుడు సాగర్ మాట్లాడుతూ, 4 కొత్త కార్మిక కోడ్ల వలన దేశం లో ఉన్న, కార్మిక వర్గానికి, మెడికల్ & సేల్స్ రిప్రెజెంటేటివ్స్ కు, తీవ్ర అన్యాయం జరుగుతుందని, అన్నారు. యూనియన్ ఏర్పాటు చేసుకొనే హక్కు ను , న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేసే హక్కును కూడా కాలరాసేలా ఈ చట్టాలు ఉన్నాయని, అన్నారు. మెడికల్&సేల్స్ రిప్రెజెంటేటివ్స్ కోసం ఏర్పాటు చేయబడిన సేల్స్ ప్రమోషన్, ఎంప్లాయిస్ ( ఎస్‌పిఈ) యాక్ట్ 1976 కూడా రద్దు చేయడంతో దేశ వ్యాప్తంగా పని చేస్తున్న మెడికల్&సేల్స్ రిప్రెజెంటేటివ్స్‌కి కనీస వేతన చట్టం, బోనస్ చట్టం, గ్రాట్యుటీ చట్టం, ఇలాంటి ఎన్నో చట్టాల అమలు ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. దీనికి వ్యతిరేకంగా మెడికల్ & సేల్స్ రిప్రెజెంటేటివ్స్ పని ప్రదేశాలలో నల్ల బ్యాడ్జ్ లు ధరించి 24,25, 26 తేదీలలో పని చేయడం జరుగుతుంది అని తెలిపారు. ప్రభుత్వం దిగివచ్చి మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ కి చట్టబద్ధమైన పని విధానాలు రూపొందించాలి అని,ఎస్‌పిఈ యాక్ట్ 1976ని పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి కుమార్,వి సంతోష్,ఉపాధ్యక్షులు సిహెచ్ రామకృష్ణచారి తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 25న మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులు అందించాలి

## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క




**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25వ తేదీన మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా నుండి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ సృజన,సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,గ్రామీణ అభివృద్ధి అధికారులు, జిల్లా మహిళా సమాఖ్య సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన మహిళలకు చీరల పంపిణీ తో పాటు అన్ని నియోజకవర్గ కేంద్రాలలో మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీకి ఏర్పాట్లు చేయాలని తెలిపారు.




జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనం సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా సమాఖ్య సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 25న జిల్లాలోని కాగజ్ నగర్, ఆసిఫాబాద్ డివిజన్ కేంద్రాలలో శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులతో మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించే దిశగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాస్టిన్ జోల్, జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల ప్రక్రియ పున:పరిశీలన

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిబంధన, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం, జనాభా ప్రాతిపదికన ప్రకారం ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్ వారి జనాభా సంఖ్య కంటే తక్కువగా ఉండకూడదని, అదే విధంగా మొత్తం రిజర్వేషన్స్ 50 శాతానికి మించకూడదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 సందర్భంలో బి.సి. డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా జిల్లాలోని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు రిజర్వేషన్ల ప్రక్రియ పునః పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 306 గ్రామపంచాయతీలు, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొన్న నియమావళి ప్రకారం రిజర్వేషన్ ప్రక్రియ పునః పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. భీమారం మండలంలో ఎస్.సి. 30.2 శాతం, ఎస్.టి. 20.15 శాతం (మొత్తం 50.35 శాతం) బి.సి. 0, కాసిపేట మండలంలో ఎస్.సి. 21.06 శాతం, ఎస్.టి. 29.40 శాతం (మొత్తం 50.46 శాతం), బి.సి. 0, కోటపల్లి మండలంలో ఎస్.సి. 37.77 శాతం, ఎస్.టి. 9.63 శాతం (మొత్తం 47.4 శాతం) , బి.సి. 0, మందమర్రి మండలంలో ఎస్.సి. 33.41 శాతం, ఎస్.టి. 16.39 శాతం (మొత్తం 49.8 శాతం), బి.సి. 0, నెన్నెల మండలంలో ఎస్.సి. 29.96 శాతం, ఎస్.టి. 15.20 శాతం (మొత్తం 45.16 శాతం), బి.సి. 0, ప్రకారంగా నమూనా రిజర్వేషన్లలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు కేటాయించినట్లయితే నిబంధనల ప్రకారం 50 శాతం రిజర్వేషన్ దాటుతుందని, ఈ కారణంగా వెనుకబడిన తరగతులకు (బి.సి.లకు) రిజర్వేషన్ల కేటాయింపు జరగడం లేదని తెలిపారు. తదుపరి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# బీసీలకు అన్యాయం చేస్తున్నారంటూ తాసిల్దార్‌కు వినతి

**బెల్లంపల్లి, నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్:**

బీసీలకు ప్రభుత్వం అన్యాయం చేస్తున్నారని బీసీ నాయకులు గంధం తిరుపతి, పనస గణేష్,బత్తుల రమేష్, మార్త బాపులు తాసిల్దార్ కృష్ణకు సోమవారం వినతి పత్రం అందజేశారు. బెల్లంపల్లి మండలంలో 17 గ్రామ




పంచాయతీలకు బిసి రిజర్వేషన్ సంబంధించి బీసీలకు 42 శాతం అంటే 7 సర్పంచ్ రిజర్వేషన్లు రావాల్సి ఉండగా, కనీసం పాత పద్ధతిలో 23 శాతం ఇచ్చిన నాలుగు స్థానాలు రిజర్వేషన్ ఇవ్వాల్సి ఉండగా, ఇప్పుడు ఇచ్చిన రిజర్వేషన్లు బెల్లంపల్లి మండలంలో రెండు రిజర్వేషన్లు ఇచ్చి బీసీలకు అన్యాయం చేశారని దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.

# మహిళ మృతికి కారణమైన ఆటో డ్రైవర్ కు 10 ఏళ్ల జైలు శిక్ష

**బోథ్,నవంబర్ 24. సూర్య మేజర్ న్యూస్:** మద్యం తాగి నిర్లక్ష్యంగా ఆటో నడిపి మహిళ మరణానికి కారణమైన ఆటోడ్రైవర్‌కు 10 సం" కఠిన కారాగార శిక్షతో పాటు రూ 8500/- జరిమాన విధిస్తూ అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మి తీర్పును వెలువరించారు.వివరాల్లోకి వెళితే షేక్ జావిద్ పాషా 24 మార్చ్ 2021లో బోథ్ గ్రామస్తులరాలైన బాధితురాలు పవర్ నిర్గుణ సోనాల గ్రామం నందు కూరగాయలు అమ్మి తిరిగి బోథ్‌కు వస్తున్న క్రమంలో సోనాల ఆటో స్టాండ్ నందు మద్యం సేవించి ఉన్న నేరస్థుడు షేక్ జావిద్ పాషా అనే వ్యక్తి ఆటోలో బోథ్ పట్టణానికి చెందిన చంద్రమోహన్, గంగారెడ్డి, అర్చన, అఫ్రోజ్, శ్యామల మరి కొంతమందితో బోథ్ వైపు వస్తున్న క్రమంలో అదివరకే మద్యం సేవించి అజాగ్రత్తతో నిర్లక్ష్యంగా ఆటోని నడుపుతూ టివిటి గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న ఆటోని ఢీకొట్టగా రెండు ఆటోలు పల్టీలు కొట్టి ఆటోలో ఉన్న ప్రయాణికులకు గాయాలయ్యాయి. అందులో ప్రయాణిస్తున్న బాధితురాలు పవర్ నిర్గుణ తీవ్ర గాయాలై, అధిక రక్తస్రావంతో ఆసుపత్రికి తరలించే క్రమంలో మరణించినది. మిగిలిన వారికి గాయాలు కాగా ఆసుపత్రి నందు చికిత్స చేయడం జరిగింది.ఈ సంఘటనపై బాధితురాలి కొడుకు పవర్ అరవింద్ ఫిర్యాదు మేరకు బోథ్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై రాజు, క్రైమ్ నెంబర్ 31/21, సెక్షన్304-2 ,338,337 ఐపిసి లతో కేసు నమోదు చేయడం జరిగింది. అప్పటి సీఐ ఎం నైలు కేసు దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీటు దాఖలు చేయడం జరిగింది. ఈ కేసు నందు కోర్టు లైసెన్ అధికారి ఏఎస్ఐ ఏ వెంకటమ్మ, కోర్టు డ్యూటీ అధికారి డి శ్రీనివాస్ 19 మంది సాక్షులను కోర్టు నందు హాజరుపరచగా,పిపి షహీనా సుల్తానా వాదనలు వినిపించి నేరం రుజువు చేయడం జరిగింది.వాదనలు విన్న అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మి ముద్దాయిని నేరం రుజుపన చేస్తూ ముద్దాయికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ 8500/- జరిమానా విధించడం జరిగింది.కఠినమైన శిక్షలతోనే నేరాలను అదుపు చేయవచ్చని మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు.ఈ కేసు నందు నిరూపణలో ప్రతిభ కనబరిచిన కోర్టు డ్యూటీ పోలీసు అధికారులను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# ఇసుక తెచ్చి చూడు ఇల్లు కట్టి చూడు

## - ట్రాన్స్పోర్ట్ చార్జీల పేరిట ఇసుక ధర పెంపు - ట్రాక్టర్ యజమానుల సిండికేట్ - లబ్ధిదారుల జేబుకు చిల్లు - పట్టించుకోని అధికారులు



**లక్షెట్టిపేట, సూర్య మేజర్ న్యూస్క :** ఇళ్లు లేని పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందజేస్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ట్రాక్టర్ యజమానులు సిండికేట్గా ఏర్పడి ట్రాన్స్పోర్ట్ చార్జీలను భారీగా పెంచడంతో లబ్ధిదారులు బెంబేలెత్తుతున్నారు.

### చార్జీల భారం తగ్గాలంటే

ఇసుక తరలింపునకు ట్రాన్స్పోర్ట్ చార్జీల ధరలు తగ్గాలంటే అధికారులు మండలంలో మరో రెండు మూడు గ్రామాల్లో ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇస్తే మంచిదని ఇందిరమ్మ లబ్దిదారులు పేర్కొంటున్నారు. అలా ఇసుకకు డిమాండ్ తగ్గి ధరలు తగ్గుతాయని పలువురు చెబుతున్నారు. తవ్వకాలకు అనుమతులు

వర్షాలు తగ్గుముఖం పట్టడంతో గోదావరి నదిలో నీటి ప్రవాహం తగ్గింది. మండలంలో ఇసుక పాయింట్లు లేక హాజీపూర్ మండలంలోని ముల్కల్ల గ్రామంలో మాత్రమే ఇసుక పాయింటు ఉంది. అయితే ఇందిరమ్మ ఇళ్ల కోసం అధికారులు హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామ సమీపంలోని రాళ్ళ వాగులో ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇచ్చారు. ఇసుక కొరత తీవ్రంగా ఉండటంతో ఇసుకకు భారీగా డిమాండ్ ఏర్పడింది. మండలంలో ఎక్కడ ఇసుక పాయింట్లు లేకపోవడం గమనార్హం. అధికారులు ఒకే గ్రామంలో ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇవ్వడంతో ఇసుక కోసం లబ్దిదారుల నుంచి భారీగా డిమాండ్ ఏర్పడింది. ఇసుక డిమాండ్ ను ఆసరగా చేసుకుని ట్రాక్టర్ యజమానులు ట్రాన్స్పోర్ట్ చార్జీలను భారీగా పెంచేశారు.

### ఎమ్మెల్యే ఆదేశాలు సైతం..

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఏ గ్రామానికి ఎంత మేర ట్రాన్స్పోర్ట్ చార్జీలు వసూలు చేయాలనే విషయమై ట్రాక్టర్ యజమానులతో ఇదివరకే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చర్చించారు. లబ్ధిదారుల నుంచి తక్కువ మొత్తంలో చార్జీలు వసూలు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆ ఆదేశాలను లెక్క చేయకుండా ట్రాన్స్పోర్ట్ చార్జీలను భారీగా పెంచేశారు.

### చార్జీలు పెంచిన అధికారులు పట్టించుకోవడం లేదు

గతంలో రూ.2 వేల నుంచి రూ.2500 వరకు వసూలు చేసేవారు. ప్రస్తుతం రూ.2700 నుంచి రూ.3 వేల వరకు వసూలు చేస్తున్నారని , చార్జీలను పెంచినా అధికారులు పట్టించుకోవడం లేదని లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పట్టించుకొని చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుకుంటున్నారు.

# అమ్మానాన్న ప్రిన్సిపాల్ ఇబ్బందులు పెడుతున్నారు అంటూ విద్యార్థినిల లేఖ.

## - బెల్లంపల్లి మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ వేధింపులు.

**బెల్లంపల్లి, నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్:**

అమ్మానాన్న మా ప్రిన్సిపాల్ మానసికంగా వేధింపులకు గురి చేస్తుందంటూ బెల్లంపల్లి పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులకు రాసిన లేక చర్చనీయాంశంగా మారింది. తమ పాఠశాలలో ప్రిన్సిపల్ రమాదేవి తమని మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని ఏదైనా అడిగితే మీరు రైతు కూలీ పనులు చేసేవారి బిడ్డలని అవహేళనగా మాట్లాడుతున్నారని లేఖలో తెలిపారు. ఏదైనా పని అడుగుతే డబ్బులు ఇవ్వాలని అప్పుడే చేస్తానని వేధింపులకు




పాల్పడుతుందని లేఖలో విద్యార్థినీలు తెలిపారు. వారి తల్లిదండ్రులకు ఇట్టి లేఖను రాస్తూ సోమవారం ఉదయం పాఠశాలకు అందరూ తల్లిదండ్రులతో రావాలని అలాగే మీడియాకు కూడా సమాచారం ఇచ్చి రావాలని విద్యార్థులు లేఖ లో పేర్కొన్నట్లు తెలుస్తోంది.ఉదయం తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని ఆందోళన చేసే ప్రయత్నం చేశారు. దీంతో ప్రిన్సిపల్ ఎక్కడ తన పేరు మీడియాలో వస్తుందని ఉన్నతాధికారులు తమపై చర్యలు తీసుకుంటారని ఆందోళన చెంది తల్లిదండ్రులను, పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థినులను ఉజ్జగించే ప్రయత్నం చేశారన్న వార్తలు వినిపిస్తున్నాయి.పాఠశాలకు బయట తాళం వేసి కనీసం ఎవరిని అనుమతించకుండా చేయడంతో, ఈ విషయంపై ప్రిన్సిపాల్ రమాదేవిని ప్రశ్నించగా దాటవేసే సమాధానం చేశారు.

### జ్యోతిబాపూలే పాఠశాలను సందర్శించి వివరాలు తెలుసుకుంటాం.

### .... ఎంఈఓ పోచన్న.

జ్యోతిరావు పూలే పాఠశాలలో ప్రిన్సిపల్ విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని సోమవారం ఆందోళనలో చేసిన విషయం తెలిసిందని ఎంఈఓ పోచన్న తెలిపారు. వెంటనే పాఠశాలను సందర్శించి విద్యార్థినిలతో చర్చించి ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తానని తెలిపారు.

# వడ్డీ లేని రుణాల పంపిణీ ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క**




**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్, ప్రణాళిక శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చీరల నాణ్యత బాగుందని ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి మరో అడుగు ముందుకు వేస్తూ వడ్డీ లేని రుణాలు మహిళలకు పెద్ద ఎత్తున అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మరొక విడత పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ప్రతి శాసనసభ నియోజకవర్గంలో మహిళా సమాఖ్యలను భాగస్వామ్యం చేస్తూ నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ చీరల పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని, వడ్డీ లేని రుణాలు ప్రభుత్వ హయాంలో పునః ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యులు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. వడ్డీ లేని రుణ పథకంలో భాగంగా 304 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని, మండల, గ్రామ సమాఖ్య సభ్యులతో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో సమావేశాలు నిర్వహించాలని, ప్రతి సభ్యురాలికి నగదు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని, ఇల్లు లేని అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.




జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సమాఖ్య సభ్యుల సమన్వయంతో విజయవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


---

**కార్మికుల ప్రయోజనాలకు అనుగుణంగా**

## పాత చట్టాలను పునరుద్ధరించాలి

**- 4 చట్టాలను కేంద్రం ఉపసంహరించే వరకు ఆందోళనలు కొనసాగిస్తాం...ఏఐటీయూసీ నాయకులు**

**మందమర్రి, నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్.** కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తూ విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి కార్మికుల ప్రయోజనాలకు అనుగుణంగా పాత చట్టాలను పునరుద్ధరించాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి



కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో ఏరియాలోని అన్ని గనులు, విభాగాలపై నిరసన వ్యక్తం చేస్తూ సింగరేణి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికవర్గం ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను పూర్తిగా రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం వల్ల కార్మికులు తీరని అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక సంఘాలను, కార్మికులను నిర్వీర్యం చేసే విధంగా కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా అమలు చేస్తున్నారని ఆరోపించారు. లేబర్ కోడ్‌లలో 12 గంటల పనివిధానం, కాలపరిమితితో కూడుకున్న ఉద్యోగ నియామకాలు, చట్టబద్ధంగా సమ్మె చేసే హక్కుసైతం లేదన్నారు. పర్మినెంట్ ఉద్యోగాలను కల్పించకపోవడం, యూనియన్లు పెట్టుకునే అవకాశం లేదని, యూనియన్ గుర్తించాలంటే కంపెనీలలో పనిచేస్తున్న కార్మికుల్లో 52 శాతం సభ్యులై ఉండాలని నిబంధన ఉందని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసేంతవరకు కార్మికులు సంఘటితంగా పోరాటాలు చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపు నిచ్చారు. అలాగే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేకే5 గనిపై నిర్వహించిన కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్ మాట్లాడుతూ 4 చట్టాలను కేంద్రం ఉపసంహరించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పోరాటాలు చేసి సాధించుకున్న 44 చట్టాలు అమలులో ఉండాలని, 4 కోడ్ ల విధానాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ నాయకులు, కార్మికులతో కలిసి ఆయన సింగరేణి యాజమాన్యనికి మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, నాయకులు నాయకులు గాండ్ల సంపత్, మర్రి కుమార్ స్వామి, సిహెచ్చి శర్మ, కె ఓదెలు, కలువల శ్రీనివాస్, పారపెల్లి రాజేశం, ఏగ్గేటి రాజేశ్వర్ రావు, కన్నం వేణు, రాజశేఖర్, రాజేష్ కుమార్ యాదవ్, ప్రేమ్ లాల్, చంద్రశేఖర్, గడ్డం సంతోష్, సారయ్య, రామచందర్ లు పాల్గొన్నారు.



---

**విద్యార్థుల భవిష్యత్తుపై**

## మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్ :** విద్యార్థులు, యువత భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణపై డి.సి.పి. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, జిల్లా ఆబ్కారీ – మద్యనిషేధ శాఖ అధికారి నందగోపాల్, జైపూర్, బెల్లంపల్లి ఎ.సి.పి.లు వెంకటేశ్వర్లు, రవికుమార్, డ్రగ్ ఇన్స్పెక్టర్ చందన, మానసిక వైద్య నిపుణులతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాలను నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల



కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్లబ్ ఏర్పాట్లు ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా అవగాహన కల్పించాలని, మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించాలని, మాదకద్రవ్యాల నియంత్రణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ రిహాబిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని, ఇన్ పేషెంట్ సేవలకు కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. మందుల దుకాణాలు, ఆసుపత్రులలో అందించే గుర్తించిన ప్రత్యేకమైన డ్రగ్స్ పై రిజిస్టర్ నిర్వహించాలని, వైద్యుల సూచన మేరకు మాత్రమే మందులు విక్రయించాలని, మత్తు మందుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ., జూనియర్, డిగ్రీ కళాశాలలలో మాదకద్రవ్యాలు, మద్యం వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థినీ, విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించాలని, గురుకులాలు, వసతిగృహాలు, అన్ని విద్యా సంస్థలలో ప్రహారీ, కారిడార్లు, పరిసరాలు స్పష్టంగా కనిపించే విధంగా సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. బెల్ట్ షాపులు, గుడుంబా స్థావరాలపై పోలీసులు, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, అకస్మాత్తుగా కార్డన్ సెర్చ్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు.

డి.సి.పి. మాట్లాడుతూ జిల్లాలో నమోదైన మాదకద్రవ్యాల సంబంధించి 2025 సంవత్సరంలో 55 కేసులు నమోదు కాగా 156 మంది అరెస్టు అయ్యారని, 41 కిలోల గంజాయిని స్వాధీన పరుచుకోవడం జరిగిందని, మాదకద్రవ్యాల తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసి నిరోధించడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా మత్తు పదార్థాల నిల్వ ఉన్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100లో సమాచారం అందించి తగ్గుముఖం పట్టేలా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రధానంగా డ్రగ్స్ ఉత్పత్తి, రవాణాను అరికట్టడంలో టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా చెకోపోస్ట్ ల వద్ద విస్తృత తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ జిల్లాలోని మందుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సరైన అనుమతులు లేని దుకాణాలపై చర్యలు తీసుకోవడంతో పాటు వైద్యుల సూచన లేకుండా మందులు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
మంగళవారం 25 నవంబర్ 2025

# పేదప్రజలకు చెందవలసిన డబల్ బెడ్ రూమ్ పథకం పూర్తిస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపించి అనర్హులను తొలగించాలి - కలెక్టర్ కు వినతిపత్రం

**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణంలో కొమరం భీమ్ చౌరస్తాలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పేదలకు, అర్హులైన వారికి కేటాయించిన ఇండ్లను సర్వే జరిపించి అనర్హులను తొలగించి, అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూములు ఇవ్వాలని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ,ఎంసీపీఐ(యు), డబుల్ బెడ్ రూమ్ సాధన కమిటీ ఆధ్వర్యంలో



నిర్మల్ కలెక్టర్ గ్రీవెన్స్ లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్, ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్ లు మాట్లాడుతూ ఖానాపూర్ డబల్ బెడ్రూములలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇండ్లను కేటాయించారని గత కొన్ని నెలల నుండి అధికారుల దృష్టికి రాతపూర్వకంగా తీసుకువచ్చినప్పటికీ ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్న చందంగా నామ మాత్రంగా సర్వే చేసి కొత్త లిస్టు పెట్టి చేతులు దులుపుకున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చూపించలేదు. మిగతా వాటిలో విచారణ జరపడంలో జాప్యం జరుగుతుందని, ఎప్పుడు పూర్తిస్థాయిలో విచారణ చేస్తారో, ఇంకెంతకాలం గడుపుతారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. అర్హులైన పేదల కోసం కేటాయించినటువంటి ఇండ్లను వారికి చెందకుండా ఇతరులకు కేటాయించడం ఎంతవరకు సమంజసం. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించి సర్వేల పేరుతో కాలయాపన చేయకుండా అతిత్వరగా పరిష్కారం చేసి నిరుపేదలకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, తోటరాద, కమల, గౌస్, షాదుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లో ఉచిత వైద్య శిబిరం

**మంచిర్యాల టౌన్, నవంబర్ 24,సూర్య మేజర్ న్యూస్:**

లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల్, గోల్డెన్ జూబ్లీ ఆధ్వర్యంలో గర్మిళ్ల ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బిపి, మధుమేహం, కంటి, మొదలైన పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరం లో గర్మిల ఏరియా నుండి సుమారు 62 మంది పాలుగోన్నారు . ఈ కార్యక్రమం లో 11 మందికి కంటి కాంట్రాక్ట్ ఆపరేషన్ అవసరం ఉంటాయని



గుర్తించారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారిని త్వరలోనే లయన్స్ ఇంటర్నేషనల్ రేకుర్తి కరీంనగర్ హాస్పిటల్ లో ఉచితంగా కంటి ఆపరేషన్ కోసం పంపిస్తామన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సుంకరి శ్వేత రమేష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు హర్షనీయం అని కొనియాడారు. లయన్స్ క్లబ్ సేవలు విస్తరించి ప్రజలకు లబ్ది చేకూరాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్. కిరణ్ కుమార్ కూరపాటి, కార్యదర్శి లయన్ యిరుకుల్ల శివప్రసాద్ గుప్తా, డిస్టిక్ డయాబెటిస్ సెక్రెటరీ లయన్ డాక్టర్ సుగుణాకర్ రెడ్డి, జెడ్ సి మోదుపురం వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పంపిణీకి సిద్ధంగా ఉన్న ఇంద్ర మహిళా శక్తి చీరలు

**పెంచికల్ పేట్, నవంబర్ 24, సూర్య మేజర్:**

పెంచికల్ పేట్ మండల పరిధిలో ఇంద్ర మహిళా శక్తి చీరల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన మహిళలకు ఈ చీరలను అందజేయనున్నారు. సంబంధిత అధికారుల సమాచారం ప్రకారం, చీరలను గ్రామ, వార్డు స్థాయిలో పంపిణీ చేసేందుకు షెడ్యూల్ సిద్ధం చేశారు. అర్హులైన లబ్ధిదారులందరికీ సమయానికి చీరలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మండలం లో 2909 మంది మహిళా సమైక్య సభ్యులు ఉండగా 1200 చీరలు మాత్రమే వచ్చాయని వాటిని ఇప్పుడు అర్హులైన వారికి అందించడం జరుగుతుందని మిగతా వారి కి త్వరలోనే అందుతాయని ఏపీఎం అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ లు లక్ష్మినారాయణ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా టి ఎస్ టి డబ్ల్యూ టి యు

## - సభ్యత్వం రాథోడ్ రవీందర్

**కాగజ్నగర్, నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్:**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ డివిజన్ అంతటా గిరిజన సంక్షేమ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం ప్రత్యేకంగా స్థాపించబడిన టీ ఎస్ టీ డబ్ల్యూ టీ యూ మాతృ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం చాలా ఉత్సాహంగా సోమవారం నిర్వహించామని జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ తెలిపారు. ఈ సంఘం గిరిజన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే దిశగా పోరాటం చేసే ఏకైక సంస్థ అని కాగజనగర్,సిర్పూర్, కౌటాల,బెజ్జూర్,చింతల మానేపల్లిచింతల మానేపల్లి,పెంచికలపేట,దహెగామ్



వంటి మండలాల ఆశ్రమ పాఠశాలల్లో ఈ సభ్యత్వ నమోదు నిర్విరామంగా, పెద్ద ఎత్తున సాగిందని జిల్లా కోశాధికారి కూడ్మేత అనంత్ తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరూ 100 శాతం సభ్యులుగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్రముఖులు,సంఘ సోదర సోదరీమణులు కీలకంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయుల ఐక్యతను పెంచడంతో పాటు వారి సంక్షేమం కొరకు వ్యవస్థాపక సంఘంగా దృఢంగా నిలబడేందుకు దోహదపడుతుంది. ఈ సభ ద్వారా టీ ఎస్ టీ డబ్ల్యూ టీ యూ సమర్థవంతమైన సంఘటనా శక్తిని సాధిస్తూ గిరిజన ఉపాధ్యాయుల సమస్యలకు శాశ్వతఆయన తెలిపారు పరిష్కారాలు తీసుకురావడానికి దోహదపడుతుందని ఆయన తెలిపారు.

# బీసీల పట్ల కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి లేదు

## -బీజేపీ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర గౌడ్

**మంచిర్యాల టౌన్,నవంబర్ 24,సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పై చిత్త శుద్ధి లేదు అని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తప్పుల తడకగా బీసీ రిజర్వేషన్ కేటాయించి మరొకసారి బీసీలకు అన్యాయం చేసిన సందర్భంగా రిజర్వేషన్లు సవరించే విధంగా రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుల తడకగా రిజర్వేషన్లు ఇవ్వడాన్ని ఆయన తప్పు పట్టారు. మంచిర్యాల జిల్లాలో 306 సర్పంచ్ స్థానాలు ఉంటే కేవలం 21 స్థానాలు మాత్రమే బీసీలకు కేటాయించారని అన్నారు. గతం లో కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీలకు



రిజర్వేషన్ ఇస్తామని జీవో ఇచ్చి బీసీలను నయవంచనకు గురి చేసిందన్నారు. సర్పంచ్,ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కేటాయిస్తామని చెప్పి బీసీ లు ఎక్కువగా ఉండే గ్రామాల్లో కేవలం ఏడు శాతం కేటాయించి, బీసీల పట్ల పక్షపాత వైఖరి చూపించిందన్నారు. బీసీలను ఈ ప్రభుత్వం బిచ్చగాళ్ళలా చూస్తుందని మండిపడ్డారు. కోటపల్లి మండలంలో, భీమారం మండలంలో 50% ఓసీలకు రిజర్వేషన్ చేసి ఒక్కటి కూడా బీసీల కేటాయించలేదని పేర్కొన్నారు. చెన్నూరు లో రెండు స్థానాలు కేటాయించి బిచ్చగాల్లలా బీసీ లను చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన బీసీ డిక్లేషన్ హామీని 42 శాతం రిజర్వేషన్ హామీని విస్మరించి ప్రభుత్వం బీసీల ఆత్మగౌరవాన్నీ దెబ్బతీసింది అన్నారు. కేవలం ఏడు శాతం రిజర్వేషన్ మంచిర్యాల జిల్లాలో అమలు చేయడం పట్ల బీసీల ఆత్మగౌరవని దెబ్బతీయడమే అని ఆయన అన్నారు. తక్షణమే రిజర్వేషన్ల అంశాన్ని పునరాలోచించి బీసీలకు గతంలో ఉన్న మాదిరిగా చట్టబద్ధంగా కనీసం 22% రిజర్వేషన్ జిల్లాలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి,జిల్లా ఉపాధ్యక్షులు జోగుల శ్రీదేవి, పబ్బతినేని కమలాకర్ రావ్, కోటపల్లి మాజీ ఎంపీపీ మంత్రి రామయ్య, నాగేశ్వర్ రావు, మంచిర్యాల కార్పొరేషన్ వివిధ జోన్ల అధ్యక్షులు, అమీరిశెట్టి రాజు కుమార్, కుర్రె చక్రవర్తి, సత్రం రమేష్, మద్ది సుమన్ యాదవ్, బుర్ల చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లలో గుత్తేదారు నిర్లక్ష్యం

## - నిర్మాణ దశలోనే ఊరుస్తున్న ఇంద్రమ్మ ఇల్లు
## - ఇంద్రమ్మ ఇండ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించని గుత్తేదార్
## - అధికారుల పర్యవేక్షణ శూన్యం
## - న్యాయం చేయాలంటున్న బాధితులు

**తిర్యాణి, నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్**

సొంతగూడు నిర్మించుకోవాలని పేదవాడి కలను నిజం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా గిరిజనులకు పీఎం జన్మన్ తోపాటు ఇంద్రమ్మ ఇండ్ల పేరిట సొంత గృహాలను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించాయి. అయితే ఇదే అదునుగా భావించిన కొందరు గుత్తేదారులు అమాయకమైన గిరిజనులను ఆసరా చేసుకుని వాళ్ళ ఇండ్లను నిర్మిస్తామంటూ ముందుకు వచ్చారు. గుత్తి దారులను నమ్మిన గిరిజనులు తమ ఇండ్లను



నిర్మించాల్సిందిగా కోరడంతో పనులు ప్రారంభించారు. అయితే తిర్యాణి మండలంలోని రాళ్ల కన్నే పెల్లి గ్రామానికి చెందిన గిరిజన మహిళ తుమ్రం అమృత భాయ్ కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది ఈ విషయం తెలుసుకున్న గుత్తి దారు వాళ్ళ ఇంటికి వెళ్లి ఇల్లు నిర్మించి ఇస్తానని తనకు ఇల్లు పై వచ్చే బిల్లును ఇవ్వాల్సిందిగా కోరారు. అమృత బాయి అంగీకరించడంతో పనులు ప్రారంభిం చాడు గుత్తేదారు. దీంతో గత రెండు వారాల క్రితం స్లాబ్ వెయ్యగా నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో స్లాబ్ నుండి దారాలు పడి ఇల్లంతా ఊరుస్తుంది. స్లాబ్ దృఢత్వం కోసం స్లాబ్ పైన ఇంటి యజమాని నీళు పట్టడంతో ఎక్కడికక్కడ ఉటలు పడ్డట్లు



దారాలు పడడంతో ఇంటి యజమానురాలు నిర్గంత పోయింది వెంటనే గుత్తి ధరకు సమాచారం అందించారు. గుత్త దారు స్పందించకపోవడంతో మీడియాను ఆశ్రయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వారాల క్రితం వేసిన స్లాబ్ ఉరవడం ఆశ్చర్యం కలిగిస్తుందని ఇప్పటివరకు మూడుసార్లు బిల్లులు గుత్తి దారుకు అందించిన నాణ్యత ప్రమాణాలు లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టారని. స్లాబ్ నుండి దారులు పడుతున్నాయని చెప్పిన గుత్తేదారు స్పందించడం లేదని పేర్కొన్నారు. అమాయకుల ను చూసి మోసం చేసుడు సబబు కాదని తెలిపారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

### ఇదే ఇలా మరి అవి ఎలానో

మండలంలోని రాళ్ల కన్నపల్లి గ్రామంలో అమృత భాయ్ ఇల్లు నిర్మాణం చేపట్టిన సదరు గుత్తిదారే సుంగపూర్‌లోని పిఎం జన్మన్ కింద కోలం గిరిజనులకు మంజూరైన సుమారు 60 ఇండ్ల వరకు పనులు ప్రారంభించాడు.



నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనుల చకచక ముగించుకొని వెళ్ళిపోదామని ధోరణిలో గుత్తేదార్ ఉన్నట్లు తెలుస్తుంది. అమాయకమైన గిరిజనులు సొంతగూడు నిర్మించుకోవాలనే ఆశలపై గుత్తేదారు నీళ్లు చల్లుతున్నట్లు ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నాణ్యత ప్రమాణాలను పాటించేటట్లు చూడాలని గిరిజనులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# విశ్రాంత సింగరేణి ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం

**బెల్లంపల్లి, నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్:**

డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ కాంపెయిన్ 4.0 కార్యక్రమంలో భాగంగా విశ్రాంత సింగరేణి ఉద్యోగులకు సీఎంపిఎఫ్ కోల్ మైన్స్ పెన్షన్ రినివల్ చేసుకోవడం పట్ల గోలేటి జిఎం కార్యాలయంలో సీఎంపీఎఫ్ అధికారులు సోమవారం అవగాహన కల్పించారు. ఇకపై పెన్షన్, రినివల్ మీసేవ కేంద్రాల్లో మాత్రమే కాకుండా మన సెల్ ఫోన్ ద్వారా చేసుకోవచ్చని వివరించారు. ప్రాక్టికల్ గా సెల్ ఫోన్ లో సంబందిత వివరాలతో రినివల్ చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి ఎస్. తిరుపతి, డిజిఎం (ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహరా, సీఎంపిఎఫ్ అధికారులు శ్రీనివాస్, మనోహర్, పర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి ఎం. శ్రీనివాస్, ఏటిబి సెల్ ఇంచార్జి డి. ప్రశాంత్, క్లర్క్ లు, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం 25 నవంబర్ 2025

## వైన్ షాప్ వద్దంటూ మహిళల ధర్నా, రాస్తారోకో

**కాగజ్నగర్, నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్ :**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం ఈస్ గం నజ్రుల్ నగర్ గ్రామ పంచాయతీ వద్ద ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపును కేటాయించారు, దానితో మందుబాబుల వలన మహిళలకు చాలా ఇబ్బంది కలుగుతుంది అని గతంలో జిల్లా అధికారులకు వినతులు సమర్పించిన ఫలితం లేకుండా పోయింది. దానితో గ్రామ మహిళలు ఐద్వా ( డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈస్ గం చౌరస్తా వద్ద సోమవారం మూడు గంటల పాటు రాస్తారోకో నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాచర్ల వినోద, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్




వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో వైన్స్ ఉండడం వల్ల మందుబాబులు మహిళల పట్ల విచక్షణ రైతంగా ఒక ప్రవర్తిస్తున్నారని దానితో మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వైన్ షాపులు అక్కడి నుంచి ప్రభుత్వ నిబంధన ప్రకారంగా గ్రామానికి దూరంగా తరలించాలని డిమాండ్ చేశారు, దీనిలో ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు ముఖ్యంగా ఈ వైన్స్ షాప్ వలన నజ్రున్ నగర్ మహిళలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మందుబాబులు ఇబ్బందులు పెడుతున్నారని పోలీసు అధికారులకు కూడా విన్నవించారు, అయినా కూడా ఇటు ఎక్సైజ్ అధికారులు పోలీస్ అధికారులు పట్టించుకోవడం లేదు వెంటనే వైన్స్ ను గ్రామానికి దూరంగా కేటాయించాలని ఎక్సైజ్ శాఖను డిమాండ్ చేశారు. అనంతరం ఉదృతం కావడం పోలీసుల నాయకుల మధ్య ఉదృత వాతావరణం కొనసాగింది. అనంతరం నాయకులని మహిళాలును సంజయించి వినతి పత్రం ఎస్ఐ తీసుకున్నారు, త్వరలో ఈ అంశంపై పై అధికారులతో చర్చించి వైన్ షాప్ ను తొలగించే విధంగా చొరవ తీసుకుంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు మమత రానా , మండల ఉపాధ్యక్షురాలు కాజల్ బిస్వాస్, సుచిత్ర మండల్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్, డివైఎఫ్ఐ మండల నాయకులు ఇంద్ర మండల్, ప్రకాష్ రానా, ప్రశాంత్ దాస్, రైతు సంఘం మండల్ నాయకులు జగదీష్ భరాయ్. మహిళలు విద్యుత్ సర్కార్, లలిత సర్కార్, శరతి హాల్దార్. తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు చేసిన కేసులో నిందితుడుకి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.50,000 జరిమానా

### - ఆసిఫాబాద్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.పీ. రమేష్ తీర్పు

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం జిల్లా జైనూరు మండలంలోని గత నెలలో గంజాయి మొక్కలు సాగు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు కాగా సోమవారం రోజున ఆ నిందితుడికి ఐదేళ్లు జైలు శిక్ష , 50000 జరిమానా విధించారు.ఎస్పీ వివరాల



ప్రకారం, 18-10-2023న జైనూర్ ఎస్ఐ సందీప్‌కు లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు భూసి మెట్ట గ్రామంలోని పత్తి పంటలో నిషేధిత గంజాయి మొక్కలను సాగు చేస్తున్న బోలె పాండురంగ్, పత్తి పంట లో తనిఖీ నిర్వహించగా, మొత్తం 50 గంజాయి మొక్కలు బయటపడ్డాయి. దీనిపై కేసు నమోదు చేసిన ఎఎస్ఐ రాథోడ్ ఉమేష్, తర్వాత దర్యాప్తు చేపట్టిన రెండవ ఐఓ జీ. మల్లేష్ ( జైనూర్ సిఐ), మూడవ ఐఓ కే. అంజయ్య (జైనూర్ సిఐ) విచారణ కొనసాగించారు.ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ జగన్మోహన్ రావు, తమ వాదనలు వినిపించగా, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ సాక్షాదారాల సహకారం ద్వారా నిందితుడికి శిక్షపడేలా కీలక పాత్ర పోషించారు.నిందితుడికి శిక్ష ఖరారయ్యేలా కృషి చేసిన ప్రస్తుత ఎస్సై జి. రవికుమార్, ప్రస్తుత సిఐ రమేష్, ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ అలాగే కోర్ట్ లైజనింగ్ అధికారులను జిల్లా ఎస్పీ నితిక పంత్ అభినందించారు.

# ఏజెన్సీలో ఎస్సీల రిజర్వేషన్స్ లో అన్యాయం జరుగుతుంది

**లక్షెట్టిపేట, నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్ :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ఏరియాల్లోని ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల రిజర్వేషన్స్ లో ఎస్సీలకు అన్యాయం చేస్తున్నాయని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు గోళ్ళ రాయమల్లు అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం ఏజెన్సీ ఏరియాల్లో ఎస్సీలకు వార్డ్ సభ్యుల రిజర్వేషన్స్ కేటాయించడం అనేది 2018 వరకు జరిగిందన్నారు కానీ 2018 నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీలో ఎస్సీ వార్డ్ సభ్యుల ఎన్నికకు రిజర్వేషన్స్ అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీలను మినహాయించి మిగతా అన్ని వర్గాల వారికి 2018 నుంచి నేటి ఎన్నికల వరకు నూతన జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్స్ కల్పిస్తున్నాయని వివరించారు.




ఏజెన్సీ ఏరియాల్లో ఎస్సీలు జన్మించడమే తప్పా? అని ప్రశ్నించారు. ఏజెన్సీ ఏరియాల్లో ఎస్సీ వార్డ్ రిజర్వేషన్స్ తొలగించడం వలన ఉప సర్పంచ్ పదవి తమ వర్గాలకు అందకుండా పోతుందన్నారు.అనంతరం అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు చిప్పకుర్తి నారాయణ మాట్లాడుతూ జనాభాలో రెండున్నర శాతం ఉన్నటువంటి అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్స్ ఇచ్చి బీసీ,ఇతర బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేశారన్నారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నటువంటి ఎస్సీ పాలకులు ఈ వచ్చే ఎన్నికల్లో ఎస్సీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక మండల ప్రెసిడెంట్ చొప్పదండి రమేష్,మండల నాయకులు తోటపల్లి మహేందర్, లింగంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## తపస్ మండల కార్యవర్గం ఎన్నిక

**నెన్నెల ,నవంబర్ 24 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రాష్ట్రశాఖ ఆదేశాలతో మంచిర్యాల జిల్లాశాఖ ఆధ్వర్యంలో వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన,





కార్యదర్శులను సోమవారం ఎన్నుకోవ డం జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా యశ్వంతుల వెంకటేశ్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బండి రమేశ్ ఆధ్వ ర్యంలో ఎన్నిక నిర్వహించినట్లు తెలిపా రు. మండల అధ్యక్షుడిగా ఆత్రం నారా యణ జెడ్ పి హెచ్ స్ ఆవడం, ప్రధాన కార్యదర్శి గా దుర్గం నిర్మల ఎంపీపీ గుడిపేట్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయింపు శ్రీనివాసరావు, బగ్గని రవికుమార్ లు మండల బాధ్యులుగా ఎన్నికైన వారిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ఎలగందుల రమాదేవి, మోకెనపల్లి శ్రీనివాస్, ఆయిందాల నాగేందర్, మందాడి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి, తంబాడి లకు చిచ్చు పెడుతున్న నాయకులు లంబాడీలు దొడ్డిదారిలో ఎవరు రాలేదు రాజ్యాంగబద్ధంగానే గిరిజనులము

**నేరడిగొండ నవంబర్ 24 సూర్య మేజర్ న్యూస్**

అధికార పార్టీలో ఉండి విభజించు పాలించు అని ఎత్తుగడలో భాగంగా నడిపిస్తున్న ప్రభుత్వాలు ఆదివాసి లంబాడీలకు చిచ్చు పెట్టి ఘర్షణలకు దారితీస్తున్నారని లంబాడీల ఐక్యవేదిక అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ అన్నారు. నిన్న జరిగిన ఉట్నూర్ ఆదివాసి పోరు సభలో మాట్లాడిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి అని మహేందర్ జాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్టి నుండి లంబాడీలను తొలగించాలని పదేపదే చెప్పి లంబాడీల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్యవాదులు ఆలోచించాలని, తెలంగాణ రాష్ట్రంలో రావణకాష్టముల ఎన్నో సమస్యలు ఉన్నాయని ఏ సమస్య దొరక నట్టు ఆదివాసి గిరిజనులని రోడ్లపైకి తీసుకురావడం ఎంతవరకు సమంజసం అని మహేందర్ జాదవ్ అన్నారు. లంబాడీలు కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్నారని అన్నారు. చట్టబద్ధంగానే లంబాడిలు ఎస్టి జాబితాలోకి వచ్చారని గుర్తు చేశారు. ప్రజల ఓట్లతో గెలిచి ఆదివాసి సమాజం వైపు మొగ్గు చూపుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మహేందర్ జాదవ్ డిమాండ్ చేశారు. అభివృద్ధిని పక్కనపెట్టి లంబాడీలను తొలగించాలని చెప్పుతూ మద్దతు తెలుపుతున్న అధికార పార్టీ నాయకులను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు. లంబాడీలను రెచ్చగొడితే ఊరుకునేది లేదని అన్నారు. ఇలాగే విమర్శలు పునరావృత్తమైతే పెద్ద ఎత్తున లంబాడీలు ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ పాండ్ రాథోడ్, మండల జిల్లా నాయకులు సతీష్, అర్జున్, సునీల్, రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## జీవో 46 ప్రతులను దగ్ధం చేసిన బీసీ జేఏసీ నాయకులు

### - జీవో 46 ను ఉపసంహరించుకోవాలి- అగ్రవర్ణాల అధిపత్యాన్ని కొనసాగించేందుకేనా కాంగ్రెస్ ఎత్తుగడలు..?- బీసీ జేఏసీ నాయకులు

**మంచిర్యాల టౌన్, నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఆశలు రేపి, ఇప్పుడు 46 జీవోను జారీ చేసి, పాత రిజర్వేషన్ పద్ధతిలోనే ఎన్నికలకు వెళ్తామని ప్రకటించడం పచ్చిమోసమని, జీవో 46 ను ఉపసంహరించుకోకపోతే కాంగ్రెస్ ను బంగాళాఖాతంలో కలిపేస్తామని బీసీ జేఏసీ నాయకులు ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న కాంగ్రెస్ పార్టీ, మొన్నటి రోజున జీవో నెంబర్ 46 జారీ చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ ప్రజలను రాజకీయంగా అనగతొక్కడానికి, బీసీలకు తీవ్రమైన అన్యాయాన్ని చేసిందని, నిరసనగా మంచిర్యాల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ చౌరస్తాలో జీవో నంబర్ 46 పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా బీసీ మహిళా జేఏసీ జిల్లా కన్వీనర్ అలేఖ్య, బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ వడ్డేపల్లి మనోహర్ లు మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా బీసీలను మోసగిస్తున్న కాంగ్రెస్ పార్టీ తాజాగా మరోసారి బీసీలను నమ్మించి గొంతు కోసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీ ప్రజలకి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్, నేడు కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదని కుంటి సాకులు చెబుతూ, కేంద్ర మీద పోరాటం కూడా చేయకుండా, రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 46 ఇస్తూ పాత రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పడం అంటే బీసీ ప్రజలను వంచించి మోసం చేయడమేనని ఈ సందర్భంగా అన్నారు. మంచిర్యాల జిల్లాలో 300 స్థానాలు స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు ఉంటే కేవలం 9 స్థానాలు బీసీలకు కేటాయించడం విడ్డూరంగా ఉందని, ఇదీ ఏ పద్ధతిన కేటాయించారని ప్రశ్నించారు. పాత రిజర్వేషన్ల ప్రకారం అయినా 22 శాతం బీసీలకు 33 సీట్లు దక్కాల్సి ఉండగా, 9 సీట్లను ఏ రకంగా బీసీ ప్రజలకు రిజర్వేషన్ కల్పించిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేన్నల, మందమర్రి, భీమారం, కోటపల్లి మండలాల్లో మొత్తంగానే ఒక్క సర్పంచ్ సీటు కూడా బీసీ ప్రజలకు కేటాయించకుండా, బీసీ ప్రజలను అవమానించారని, అక్కడ మా బీసీ ప్రజలు లేరా అని ప్రశ్నించారు. మొత్తానికి మొత్తంగా జనరల్ స్థానాలను పెట్టుతూ అగ్రవర్ణాల అధిపత్యాన్ని కొనసాగించడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తుందని అన్నారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా బీసీ ప్రజలు ఎక్కడికక్కడ ఉద్యమాలు చేయడం జరుగుతుందని, దానిలో భాగంగానే మంచిర్యాల జిల్లాలో బీసీ ప్రజలు రాజకీయంగా ఎదగాకుండా చేస్తున్న ఈ జీవో నెంబర్ 46 పత్రాలను దగ్ధం చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం బీసీ ప్రజల ఆకాంక్షల కోరిక మేరకు ఈ జీవోను రద్దుచేసి, బీసీ ప్రజలకు దక్కాల్సిన 42శాతం రిజర్వేషన్ ను కల్పిస్తూ, స్థానిక సంస్థలు ఎన్నికలకు పోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా నాయకుడు కొండిల్ల శ్రీనివాస్, తులా మధుసూదన్, అడ్వకేట్ నటేశ్వర్ కట్టుకోజు రమణ, యోగానంద, మడ్డి వేణుగోపాల్ గౌడ్, బిసి జేఏసీ స్టూడెంట్ నాయకులు పూరీల్ల నితీష్, బీసీ నాయకులు బోయిన హరికృష్ణ, రమేష్ యాదవ్, తాజ్, ప్రవీణ్ శర్మ, విజయ్, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



# ఆర్కేపీ ఓపెన్ కాస్ట్ విస్తరణకు డిసెంబర్ 3న అభిప్రాయ సేకరణ

### - ప్రతి ఒక్కరు సహకరించి సంస్థ అభివృద్ధికి పాటుపడండి - ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

**మందమర్రి, నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ రెండో ఫేజ్ విస్తరణకు డిసెంబర్ 3న నిర్వహించబోయే పర్యావరణ అభిప్రాయ సేకరణకు ప్రతి ఒక్క యూనియన్ నాయకులు సహకరించి సింగరేణి అభివృద్ధికి, ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి పొందుతున్న ప్రతి ఒక్కరి అభివృద్ధికి పాటుపడాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ కోరారు. సోమవారం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాలు లో జిఎం ఎన్ రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ (ఆర్కెపి ఓసి) ప్రాజెక్ట్ విస్తరణ (ఫేజ్%-%2) కొరకు డిసెంబర్ 3న నిర్వహించనున్న పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ గురించి గుర్తింపు సంఘం ఏఐటీయూసీతో పాటు కార్మిక సంఘాలైన ఐఎన్టీయూసీ, టీబీజీకేఎస్, సిఐటియు, హెచ్ఎంఎస్, బిఎంఎస్ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ రెండో ఫేజ్ విస్తరణకు డిసెంబర్ 3న నిర్వహించబోయే పర్యావరణ అభిప్రాయ సేకరణకు ప్రతి ఒక్కరి సహకారం, స్పందన ముఖ్య పాత్ర పోషిస్తుందని, దీంతో సంస్థ పర్యావరణం, ఉద్యోగులు, స్థానిక ప్రజల పరిరక్షణతో పాటు ప్రాజెక్ట్ ప్రగతికి ప్రోత్సాహం ఇస్తుందని, ప్రతి ఒక్క యూనియన్ నాయకులు, ఉద్యోగులు, స్థానికులు సహకరించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేసి, సంస్థ అభివృద్ధికి భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం లలితేంద్రప్రసాద్, గుర్తింపు సంఘం ఏఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఐ.ఈ.డి ఎస్ ఈ కిరణ్ కుమార్, కే వెంకటరెడ్డి అడిషనల్ మేనేజర్ ఎన్విరాన్మెంటల్ డిపార్ట్మెంట్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, ఏఐటీయూసీ జిఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ, ఐఎన్టియుసి నాయకులు కాంపెల్లి సమ్మయ్య (సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్), దేవి భూమయ్య



(ఏరియా వైస్ ప్రెసిడెంట్), సిఐటియు నాయకులు వెంకటస్వామి, (ఎస్ సి ఈ యు సిఐటియు వైస్ ప్రెసిడెంట్), అల్లి రాజేందర్ (సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి), టీబీజీకేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్ (ఏరియా వైస్ ప్రెసిడెంట్), బడికెల సంపత్, బిఎంఎస్ నాయకులు, డి రమేష్, ప్రదీప్ కుమార్ (ఏరియా సెక్రెటరీ), హెచ్ఎంఎస్ నాయకులు పార్వతి రాజిరెడ్డి, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## భీమా చెక్కు అందజేత

**లక్షెట్టిపేట, నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్.**

ఉత్కూర్ కు చెందిన ముస్క శంకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జెండా వెంకటాపూర్ ఆధ్వర్యంలో సోమవారం మృతుని కుటుంబ సభ్యులకు భీమా చెక్కును డీసీఎమ్ ఎస్ చైర్మన్



తిప్పని లింగయ్య అందజేశారు. మృతుడు శంకర్ పంట రుణం తీసుకోగా అతని పేరిట భీమా కంపెనీకి సొసైటీ ఇన్సూరెన్స్ కట్టడంతో రూ 2 లక్షల ఇన్సూరెన్స్ మంజూరు అయింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాసు సురేష్, ఏ.డి.సి.సి.బ్యాంక్ మేనేజర్ నరేష్ , పి.ఏ.సి.ఎస్. సీఈవో విష్ణువర్ధన్ రావు చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యురాలు ముస్క లతకు రెండు లక్షల చెక్కును అందజేశారు.

## కొమరం భీమ్ విగ్రహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించిన - జిల్లా ఎస్పీ

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు నూతన ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన నితిక పంత్ సోమవారం రోజున జోడేఘాట్ లోని ఆదివాసి నాయకుడు కొమరం భీమ్ విగ్రహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ముందుగా ఎస్పీ, ఎఎస్పీ లకు ఆదివాసీ పెద్దలు పూల మొక్కలు అందించి, తలపాగా



చుట్టి ఘన స్వాగతం పలికారు. ఆదివాసి నాయకులు కొమరం భీమ్ విగ్రహాన్ని సందర్శించి పూలమాల వేసి, నివాళి అర్పించారు. ఆతర్వాత కొమురం భీమ్ మ్యూజియాన్ని సందర్శించి , గిరిజన ఆచార సంప్రదాయాలను అడిగి తెలుసుకున్నారు. అత్యంత మారుమూల గిరిజన ప్రజలకు కూడా పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయం అందిస్తామని అక్కడి పటేల్స్, ప్రజలతో తో అన్నారు. అనంతరం ఆదివాసీ పెద్దలు ఎస్పీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఏ.ఎస్.పి చిత్తరంజన్, వాంకిడి సీఐ సత్యనారాయణ, కెరమేరి ఎస్.ఐ మధుకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల హక్కులపై అవగాహన

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్:**

పిల్లల హక్కుల పరిరక్షణపై ఆల్ఇండియా చిల్డ్రన్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం తిర్యాణి మండలంలోని పలు విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఫోరం నేషనల్ వైస్ ప్రెసిడెంట్



జాదవ్ సాంబశివరావు, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు మడావి శివప్రసాద్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధుల్లో పిల్లల హక్కులపై చైతన్యం కల్పించారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని శివప్రసాద్ తెలిపారు. సర్పంచుల సహకారంతో బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా త్వరలో మరింత విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీ లకు అన్యాయం

**పెంబి, నవంబర్ 24,సూర్య మేజర్ న్యూస్:**

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీ లకు తక్కువ రిజర్వేషన్ కేటాయించి అన్యాయం చేసిందని పెంబి మండల బీసీ నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఐదు వెంకటేష్,పెంబి మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, సుతారి మహేందర్, పుప్పాల రవి, గాండ్ల శంకర్,రాజేశ్వర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మానానికి మండల సమాఖ్య నుండి లోన్ మంజూరు చేయించిన ఎంపీడిఒ ప్రసాద్

**కౌటాల, 24 నవంబర్, సూర్య మేజర్ న్యూస్**

గుండాయిపేట గ్రామ పంచాయతీకి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు దర్గం విటాబాయి భర్త.రాహుల్ మరియు జ్యోతి భర్త. శ్రీనివాస్కు



రూ. 50,000/- మండల సమాఖ్య నిధుల నుండి లోన్ మంజూరు చేసి చెక్కు పంపిణీ చేశారు.ఇట్టి నిధులు ఇంటి నిర్మాణం త్వరగా చేపట్టాలని.ఎంపీ డి ఒ సూచించారు ఇట్టి కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు కుసుమ, ఏపియం వోనేష్ మరియు కార్యదర్శి సాయికృష్ణ పాల్గొన్నారు.

## తప్పనిసరిగా రక్షణ సూత్రాలు పాటించాలి

**శ్రీరాంపూర్, నవంబర్ 24 సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా 24 నవంబర్ 2025 సోమవారం రోజున ఆర్కే -7 గనిని దిలీప్ కుమార్, డిడిఎంఎస్ (మెక్), అంకిత్ సింగ్, డిడిఎంఎస్ (మెక్) అధికారుల సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా డిడిఎంఎస్




అధికారులను కె.రఘు కుమార్, (జిఎం సేఫ్టీ బీపిఏ రీజియన్), విజయ్ కుమార్ (ఏరియా రక్షణ అధికారి, శ్రీరాంపూర్), ఆర్కే -7 గ్రూప్ ఏజెంట్ కె. రాజేందర్, గని అధికారులు స్వాగతం పలుకుతూ గనిలో భారీ యంత్రాల వద్ద చేపడుతున్న రక్షణ విధానాన్ని వివరించడం జరిగింది. ఈ సందర్భంగా డిడిఎమ్ఎస్ అధికారులు మాట్లాడుతూ, భారీ యంత్రాల వద్ద పనిచేసే ఉద్యోగులు తప్పనిసరిగా రక్షణ సూత్రాలు పాటించాలని, ప్రతిరోజు సంబంధిత అధికారులు యంత్రాల పనితీరును పరిశీలించాలని యంత్రాలు వద్ద సంభవించే ప్రమాదాలను నుండి యంత్రాలు గురి కాకుండా రక్షణ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని గని అధికారులకు వివరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేపడుతున్న నాలుగు లేబర్ కోడ్ లపై గని కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ తిరుపతి, రక్షణ అధికారి సంతోష్ రావు, ఫిట్ ఇంజనీర్ ప్రవీణ్, సంక్షేమ అధికారి శాంతన్ కార్మికులు పాల్గొన్నారు.



## బీటి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**గుడిహత్నూర్, నవంబర్ 24, మేజర్ సూర్య న్యూస్:**

ఎన్నో ఏళ్లుగా బిటి రోడ్డు లేక ఇబ్బంది పడ్డ లింగాపూర్ గ్రామస్తుల కల ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సాకారం చేశారు. సోమవారం గుడిహత్నూర్ నుండి లింగాపూర్ గ్రామం వరకు మూడు కోట్ల 55 లక్షల నిధులు మంజూరు



చేయించిరోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామస్తులు ఆయనకు గ్రామంలో ఘన స్వాగతం పలికి రత్నసాన్వి సొసైటీ ద్వారా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఎన్నికల్లో హామీ ఇచ్చి తమ చిరకాల రోడ్డు కలను సహకారం చేసినందుకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తిరుమల్ గౌడ్, రమేష్ జాదవ్, రవి నాయక్, సంజ ముండే, షేక్ జమీర్ జాదవ్ భీం రావ్,తెలంగే మాధవ్,ససానే సిద్దార్థ్ దోమకొండ సుధాకర్, గఫార్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### కార్మెల్ పాఠశాలలో ఘనంగా

## జాతీయస్థాయి క్రీడలు ప్రారంభం

**మందమర్రి, నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని కార్మెల్ పాఠశాలలో పలు రాష్ట్రాల నుండి హాజరైన విద్యార్థులచే జాతీయస్థాయి వాలీబాల్, కోకో, బాస్కెట్బాల్, ఎస్సే రైటింగ్, డ్రాయింగ్, డాన్స్, పోయెట్రీ, ఉపన్యాసం పోటీలను ఘనంగా ప్రారంభించారు.











సోమవారం నిర్వహించిన జాతీయ స్థాయి క్రీడ పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిషప్ జోసఫ్ తచ్చా పరంబత్, ప్రొఫెసర్ ఫ్రాన్సిస్ జేవియర్ ప్రొఫెసర్ దూసి రవిశేఖర్ & రజిత కాంచనపల్లి హెల్త్ కేర్ ప్రొవైడర్ నెదర్లాండ్ & కార్మెల్ అకాడమీ డైరెక్టర్ ఫాదర్ డాక్టర్ జె.వి.ఆర్.రెక్స్ యస్ జె పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని 30 పాఠశాలల నుండి 1000 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు రెండు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, గెలుపొందిన వారికి చివరి రోజున బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని పాఠశాల యాజమాన్యం తెలిపారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ స్వప్నం

## - రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు





**నిర్మల్ బ్యూరో / భైంసా , సూర్య మేజర్ న్యూస్ :**

కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ స్వప్నమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం రాత్రి భైంసాలోని శ్రీ గౌరీ శంకర్ ఫంక్షన్ హాలులో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి మాట్లాడుతూ, మహిళల ఆత్మగౌరవం నిలబెట్టాలన్న ఉద్దేశంతో, 'మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి' పేరుతో ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించామని అన్నారు. రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజల సర్వతో ముఖాభివృద్ధి ధ్యేయంగా ఎన్నో పథకాలను అమలు పరుస్తుందని అన్నారు. నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, వంటి ఎన్నో పథకాల ద్వారా ప్రజల అభివృద్ధి సహకారం అవుతుందని అన్నారు. మహిళలకు అద్దె బస్సులను మహిళా సంఘాల ద్వారా అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం అన్ని హామీలను నెరవేరుస్తుందని వివరించారు. మున్ముందు లబ్ధిదారులందరికి ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యవంతంగా జరగాలి -ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నాణ్యవంతంగా చేపట్టాలని ఎంపీ గోడం నగేష్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో దళారుల పాత్ర ఏమాత్రం ఉండకూడదని చెప్పారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందించాలని వివరించారు. అర్హులైన మహిళలందరూ మహిళా సంఘాల్లో చేరేలా ప్రోత్సహించాలని ఎంపీ తెలిపారు.



### జిల్లా మహిళా సంఘాలు అన్నిట్లో ఉత్తమ స్థానంలో నిలుస్తున్నాయి -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

జిల్లాలోని అన్ని మహిళా సంఘాలు అన్నిట్లో ఉత్తమ



స్థానంలో నిలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లాలో దాదాపు 8వేల మంది మహిళా సంఘాల సభ్యురాళ్లకు రుణాలు అందించామని తెలిపారు. జిల్లాకు చెందిన గణపతి సమాఖ్యకు జాతీయస్థాయిలో ఉత్తమ మహిళా సంఘ అవార్డు లభించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ సంకల్పం నెరవేరే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు.

### మహిళల అభివృద్ధి ప్రజా ప్రభుత్వం ప్రధాన లక్ష్యం

### - ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



మహిళల అభివృద్ధి ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మహిళలు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ఎన్నో రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుపరుస్తుందని అన్నారు. మహిళల ఆత్మగౌరవం పెంచాలన్న ఉద్దేశంతో 'మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి' పేరు మీద ఇందిరా మహిళా శక్తి చీరలను పంచుతున్నామని అన్నారు. మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల కే కాకుండా 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఈ చీరను అందిస్తామని వివరించారు.

### కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం -ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళల ఉన్నతి సహకారం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలందరూ ప్రభుత్వాలు అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతరం పలువురు మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. మహిళా సంఘాలకు 50 కోట్ల రుణాలతో పాటు, 8 కోట్ల 50 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను ఈ వేదిక మీదు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామని, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




---

## ఇండ్లు లేని పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం- మంత్రి జూపల్లి

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ఇండ్లు లేని పేదలందరికీ సొంత ఇంటి కలను నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సోమవారం భైంసా మండలం ఎగ్గాం గ్రామంలో కందేక కవిత, ధర్మపాల్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో ఒకదాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముధోల్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇంటిలేని పేద కుటుంబాల కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ప్రతి అర్హ కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోంది. పేదల గృహసాధన లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులను శాలువాలతో సన్మానించారు. ప్రారంభోత్సవంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



---

## పదవీ విరమణ ప్రతి ఒక్క ఉద్యోగికి అనివార్యం..జిఎం ఎన్ రాధాకృష్ణ

**మందమర్రి, సూర్య మేజర్ న్యూస్**



పదవీ విరమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగికి అనివార్యమని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అన్నారు. సోమవారం ఏరియాను సందర్శించిన జిఎం చీఫ్ సెక్యూరిటీ లక్ష్మీనారాయణకు జిఎం ఎన్ రాధాకృష్ణ మొక్కను అందచేసి స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణికి సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించి ఈనెల పదవీ విరమణ పొందబోతున్న సందర్భంగా వారు సింగరేణికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం లలితేంద్రప్రసాద్, డీజీఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, డివైపిఎం ఆసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సందీప్, కార్తీక్, సత్యనారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.